# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- రాష్ట్ర సంక్షేమానికి గ్యారెంటీ సీఎం కేసీఆర్
- దొంతికి, కాంగ్రెస్‌కు గ్యారెంటీ లేదు
- నర్సంపేటలో భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- పెద్దికి బ్రహ్మరథం పట్టిన గ్రామాలు

చెన్నారావుపేట, నవంబర్ 9: తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినా ఐదేళ్లలో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో గొప్పగా అభివృద్ధి చేశానని, తాను చేసిన పనులను చూసి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. మండలంలోని అమీనాబాద్, పత్తినాయక్‌తండా, సూర్యాపేటతండా, గొల్లభామతండా, గొల్లపల్లె, ఖాదర్‌పేట, అక్కల్‌చెడ, కోనాపురం, లింగాపురం, కల్‌నాయక్‌తండా, జీడిగడ్డతండా, ఉప్పరపల్లిలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దికి ప్రజలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజా ఆశీర్వాదంతో ఎమ్మెల్యే ప్రచారం ఉప్పెనలా సాగింది. ప్రతి గ్రామం, తండాలో డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీలు నిర్వహించారు. దీంతో గ్రామాలన్నీ గులాబీమయమయ్యాయి. అనంతరం పెద్ది మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, పరుగులు పెడుతున్న అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆరే గ్యారెంటీ అని, ఎలాంటి గ్యారెంటీలు లేని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని, కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. మండలంలో అనేక అభివృద్ధి పనులు చేశానని చెప్పారు. కాంగ్రెస్ నేత దొంతి మాధవరెడ్డి తన సొంత ఊరికి కూడా ఏమీ చేయలేదని ఎద్దేవా చేశారు. తాను అమీనాబాద్‌లో రూ. కోటితో సహకార భవనం నిర్మించానన్నారు. దొంతి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఏమాత్రం అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని కోరారు. మరోసారి ఆశీస్సులు అందిస్తే చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని పెద్ది హామీ ఇచ్చారు. ప్రచారంలో ఎన్నికల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, జడ్పీటీసీ పత్తినాయక్, పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జి వీరారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, యూత్ అధ్యక్షుడు కృష్ణచైతన్యరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, సర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, కిషన్, రమేశ్, ఎంపీటీసీ ధరావత్ శ్రీను, కడారి సాయిలు, సొసైటీ డైరెక్టర్లు, రైతు కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నారావుపేట: సూర్యపేటతండాలో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

### బీఆర్‌ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ

నల్లబెల్లి: బీఆర్‌ఎస్‌కు మండలంలో రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతున్నది. ముచ్చింపుల, ఎర్రచెరువుతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నర్సంపేట నియోజకవర్గంలోని రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఇందులో భాగంగా డివిజన్‌లో ప్రధాన జలాశయాలైన పాకాల, రంగాయ చెరువు, మాదన్నపేట చెరువులోకి గోదావరి జలాలను తరలించి, రెండు పంటలు పండేలా కృషి చేసినట్లు చెప్పారు. సబ్సిడీపై ఆధునిక పనిముట్లను అందించారన్నారు. అంతేగాకుండా విద్య, వైద్యంతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారన్నారు. కన్నారావుపేటలో 54 ఎకరాల స్థలంలో హార్టికల్చర్ రిసోర్స్ సెంటర్ మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. గ్రామాలకు లింకు రోడ్లు వేస్తూ తారురోడ్లు, సీసీ రోడ్లు నిర్మించినట్లు వివరించారు. పార్టీలో చేరిన వారిలో గుగులోత్ దేవ్‌సింగ్, బద్దూనాయక్, రామ్‌సింగ్, లాలూనాయక్, హర్జీనాయక్, పలకల వీరారెడ్డి, మిరియాల రాజన్న, సాంబయ్య, ప్రభాకర్, కోక్య, బీక్యా, భద్రు, రవినాయక్, వెంకట్రాం, జగన్‌నాయక్, రమేశ్, బోడ నారాయణ, నాగరాజు, గుగులోత్ జగన్‌తోపాటు గోవిందాపూర్‌కు చెందిన పాడియ బాలు, ఓదెలు, విజయేందర్, శంకర్, కల్తి వెంకన్న, మధుకర్, చిన్నరాజులతోపాటు మరో 15 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, సర్పంచ్ కరివేదుల వెంకట్‌రెడ్డి, నాయకులు రామునాయక్, సురేందర్‌నాయక్ పాల్గొన్నారు.



ముచ్చింపులతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పెద్ది

### అభివృద్ధి చేశా.. ఓటు అడుగుతున్నా..

నర్సంపేటరూరల్: నర్సంపేట నియోజకవర్గాన్ని ఐదేళ్లలో పార్టీలకతీతంగా ఎంతో అభివృద్ధి చేశా.. అందుకే మళ్లీ ఓటు అడుగుతున్నానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చంద్రయ్యపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బరిగెల ప్రణీత్‌తోపాటు మరికొంత మంది ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బరిగెల లావణ్య-కిశోర్‌కుమార్, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, నాయకులు పెద్ది తిరుపతిరెడ్డి, భాషబోయిన రాజు, సుంకరి సంతోష్‌రెడ్డి, లెంకాల రాము, బయ్య నవీన్ ఉన్నారు. అదేవిధంగా గురిజాలకు చెందిన ఇప్ప నర్సింహస్వామి, కొక్కు రాకేశ్‌తోపాటు మరికొంత మంది బీఆర్‌ఎస్‌లో చేరగా, పెద్ది వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, వార్డు సభ్యుడు కొక్కు రాంరాజ్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నెక్కొండ: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్ముతూ విపక్ష నేతలు పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పిట్టకాయలబోడు(మత్తడి తండా), నాజీతండా నుంచి 60 కాంగ్రెస్ కుటుంబాలు పార్టీలో చేరగా, పెద్ది వారిని ఆహ్వానించారు. పల్లె, పట్నం, తండా అన్న తేడా లేకుండా సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో బానోత్ రఘు, ఠాగూర్, లాలు నెహ్రూ, మహేందర్, కుమార్, జగ్గు, మోహన్, సుమన్, ఆలు, బాలు, రమేశ్, రవి, లాల్‌సింగ్, వెంకన్న, సదన్‌సింగ్, బదావత్ నెహ్రూ, ధరావత్ మోహన్, ధరావత్ రమేశ్, బానోత్ వెంకన్న, మంచ, రవి, బాదావత్ భద్రు ఉన్నారు. కార్యక్రమంలో రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే, సూరిపల్లి నుంచి 15 కాంగ్రెస్ కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారిలో దొమ్మడి పురుషోత్తం, కొంకాల రమేశ్, ఎండీ సలీం పాషా, బత్తిని సారంగం, కొత్తకొండ అశోక్, కనుకాల నవీన్, రాజు, సున్నపు వెంకన్న, భూకొండ సారంగం, సొల్లేటి వెంకన్న, రుద్రారపు రాంరాజు, ఇరుకు సాయిబాబు పాల్గొన్నారు.

# ఆరో రోజు జోరుగా నామినేషన్లు

- వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఒక్క రోజే 63 దాఖలు
- తూర్పులో 16, పశ్చిమ 18, నర్సంపేట 8, పరకాల 11, వర్ధన్నపేటలో 10 నమోదు

వరంగల్, నవంబర్ 9: ఐదు రోజులపాటు మందకొడిగా సాగిన నామినేషన్ల పర్వం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో గురువారం జోరుగా సాగింది. రెండు జిల్లాలు కలిపి మొత్తం 63 నామినేషన్లు దాఖలయ్యాయి. తూర్పు నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులు 16 మంది నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కొం డా సురేఖ, డమ్మీ అభ్యర్థిగా కొండా మురళీధర్‌రావు, బీఎస్పీ అభ్యర్థిగా ట్రాన్స్‌జెండర్ పుష్పితలయ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి సిద్ధం నరేశ్, ధర్మసమాజ్ పార్టీ నుంచి కేడల ప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులుగా పనికెల శ్రీనివాస్, వావిలాల రాజేందర్, బోళ్ల రామకృష్ణ, పల్లకొండ మల్లీశ్వరి, పబ్బాభాను లక్ష్మణ్, ఎదులపురం కార్తీక్, ఆడెపు నగేశ్, తోట లింగమూర్తి, పోలెపాక చంద్రకళ నామినేషన్లు వేశారు. బీజేపీ నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా రాజనాల శ్రీహరి తన రెండో సెట్ నామినేషన్ వేశారు.




నామినేషన్ వేస్తున్న చల్లా జ్యోతి

### వరంగల్ పశ్చిమలో..

హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ స్థానానికి ఒక్క రోజే 18 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, హనుమకొండ ఆర్డీవో ఎల్.రమేశ్ తెలిపారు. జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ నుంచి ఒకటి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పార్టీ నుంచి మరో నామినేషన్ పత్రాలు అందించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నాయిని రాజేందర్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు వేశారు. బీజేపీ నుంచి రావు పద్మ, కాంగ్రెస్ నుంచి డాక్టర్ నాయిని శ్రీగోదాదేవి, బీజేపీ నుంచి జన్ను మధుకర్ ఒకటి, స్వతంత్ర అభ్యర్థిగా మరో నామినేషన్ వేశారు. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి కోగిల రూప తన రెండో సెట్ నామినేషన్ వేయగా, ఏఎస్‌పీ పార్టీ నుంచి సయ్యద్ షాజీ, విద్యార్థుల రాజకీయ పార్టీ నుంచి సౌమ్యశ్రీ ఆకుతోట, ఉల్లెంగల యాదగిరి కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకటి, స్వతంత్ర అభ్యర్థిగా మరో నామినేషన్ సమర్పించినట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. స్వతంత్ర అభ్యర్థులు గుర్రం జక్కయ్య, ఫారుక్ అహ్మద్ హసన్, ఇమ్మడి రవి, సాయిని రవీందర్ నామినేషన్లు వేశారు.

### నామినేషన్లు వేసిన నాయకులు

నర్సంపేట/పరకాల: నర్సంపేటలో పలు పార్టీలకు చెందిన నాయకులు నామినేషన్లను రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి అందించారు. బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మూడో సెట్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి దొంతి మాధవరెడ్డి, బీజేపీ అభ్యర్థిగా కంభంపాటి పుల్లారావు(ప్రతాప్), బీఎస్పీ నుంచి గుండాల మదన్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా ఆరెల్లి లత, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బానోత్ ప్రేమ్, గటిక అజయ్‌కుమార్ నామినేషన్లు వేశారు. పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఒక్కరోజే 11 మంది నామినేషన్లు వేశారు. బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, చల్లా జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నుంచి రేవూరి ప్రకాశ్‌రెడ్డి, బీజేపీ నుంచి పి.కాళీప్రసాద్‌రావు, భారత చైతన్య యువజన పార్టీ నుంచి అబ్బిడి బుచ్చిరెడ్డి, ఎంసీపీఐ(యూ) నుంచి గోనె కుమారస్వామి, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి శనిగరపు రమేశ్‌బాబు, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ నుంచి దొంతుల శ్రావణ్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా గుండా రాము, ఉప్పుల శ్రీనివాస్, సోల్తి కిరణ్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు.

అంతేకాకుండా వర్ధన్నపేట శాసనసభ స్థానానికి పది మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇందులో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే అరూరి రమేశ్ నామినేషన్ దాఖలు చేయగా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ప్రతిపాదించారు. అలాగే, బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేఆర్.నాగరాజుతోపాటు ఐత ప్రవీణ్, రొడ్డ మురళీకృష్ణ, గోల్కొండ కుమార్, తాటికాయల సతీష్‌బాబు, పోట్రాజు నర్సింహరాజు, ఏఆర్.నేన ప్రేమ్‌రెడీ రిపీక, పెద్దిలింగన్నగిరి భిక్షపతి నామినేషన్లు దాఖలు చేశారు. వీరిని మద్దతుదారులు ప్రతిపాదించగా, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

## పట్టణ ఓటింగ్ శాతం పెంచడంలో
# యువత కీలక పాత్ర పోషించాలి

**కలెక్టర్ ప్రావీణ్య**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, నవంబర్ 9: పట్టణాల్లో ఓటింగ్ శాతం పెంచడంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య కోరారు. ఏవీవీ కళాశాలలో సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్స్(సీబీసీ) గురువారం నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీబీసీ వరంగల్ యూనిట్, స్వీప్‌లు సమన్వయంతో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం ఓటింగ్ నమోదు అవుతుండగా, పట్టణ ప్రాంతాల్లో రాష్ట్ర సగటు కంటే తక్కువగా నమోదు అవుతున్నదని తెలిపారు. యువత ఓటు వినియోగించుకోవడంలో ముందుండడమే కాకుండా ఇతరులను ఓటుహక్కు వినియోగించుకునేలా చైతన్యం చేయాలన్నారు. సీబీసీ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరనేని మాట్లాడుతూ రాష్ట్ర సగటు కంటే తక్కువ ఓటింగ్ నమోదైన ప్రాంతాలను గుర్తించి మిషన్ 29 పేరుతో ఎన్నికల కమిషన్ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి, డీపీఆర్‌వో అయూబ్ అలీ, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహమూర్తి, ఏవీవీ కళాశాల కార్యదర్శి చందా విజయకుమార్, ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ఎన్నికల ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలి

పోచమ్మమైదాన్: ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల ఏర్పాట్లకు సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఆటోనగర్‌లోని ప్రభుత్వ గిర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గణేశ్‌నగర్‌లోని మౌలాలి ఉన్నత పాఠశాలలోని 9, 10, 11, 12, 19, 20 పోలింగ్ కేంద్రాలను గురువారం ఆమె సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విధిగా పారిశుధ్య నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్లు చెప్పారు. సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అభ్యర్థులు, ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఆమె వెంట తూర్పు పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన నోడల్ అధికారి, డీఈ రవికుమార్, వెంకటేశ్, హరి, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.